**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.08.2018.**

## గవర్నర్‌పేట-2 డిపో రెస్ట్ రూమ్‌లో మహిళా కండెక్టర్ బంగారపు వస్తువులు దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునికి జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.466/2015 సెక్షన్ 380, 411 ఐ.పి.సి** కేసులలో నిందితుడైన విశాఖపట్నం జిల్లా, గంగవరం గ్రామానికి చెందిన కొండా సంతోష్(26)కు ఈ రోజు అనగా ది.20.08.2018న 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు 9 నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, తోట్లవల్లూరు గ్రామానికి చెందిన పల్లపోతు దుర్గాభవాని(36), గవర్నర్‌పేట-2 డిపోలో కండెక్టర్‌గా పనిచేయుచుండగా, ది.30.12.2017వ తేది ఉదయం 5.00 గంటలకు కాల కృత్యాలు తీర్చుకొను నిమిత్తం తన మెడలోని బంగారు నాంతాడు తీసి ఒక బరిణిలో పెట్టి ఆర్.టి.సి-2 డిపోలోని రెస్ట్ రూమ్‌లో పెట్టి డ్యూటీకి వెళ్ళి తిరిగి ఉదయం 8.00 గంటలకు వచ్చి చూడగా పై నిందితుడు సదరు బంగారు నాంతడు కలిగి ఉన్న బరిణిని దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.బాలమురళీ కృష్ణ గారు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విశాఖపట్నం జిల్లా, గంగవరం గ్రామానికి చెందిన కొండా సంతోష్(26)పై కేసు నిరూపించ బడటంతో, 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు, ఈ రోజు అనగా ది.20.08.2018న నిందితునకు 9 నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమాన విధించడం జరిగింది.

---xx---